తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
29 ఆగస్టు 2025
పేజీలు : 08





## పోలీసు వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

- సీఐతో పాటు సిబ్బందికి గాయాలు
- పరామర్శించిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : జిల్లాకు సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర సమీపంలో ఉన్న డొల్లారా గ్రామం వద్ద గురువారం ఉదయం ఆగి ఉన్న పోలీసు వాహనాన్ని వెనక నుంచి లారీ డీ కొట్టిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పెన్ గంగా సరిహద్దున ఉన్న బ్రిడ్జి, డొల్లారా గ్రామం వద్ద పోలీసు విధులు నిర్వర్తిస్తుండగా ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుండి కంటైనర్ లారీ ఢీ కొట్టింది. వాహనంలో కూర్చుని ఉన్న జైనథ్ సిఐ డి సాయినాథ్ మరియు వాహనం బయట ఉన్న డ్రైవర్ షబ్బీర్ కు గాయాలు అయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని ఇద్దరిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఎలాంటి అత్యవసర పరిస్థితి నెలకొన్న మెరుగైన సేవల నిమిత్తం సమాచారం అందించి ఉత్తమమైన వైద్య చికిత్సలను అందించేలా చూడాలని సూచించారు.

# నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు

- స్తంభించిన జనజీవనం
- అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలు



నిర్మల్ రూరల్, ఆగస్టు28 (జనంసాక్షి) : జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పట్టణ,పరిసర ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. వర్షాలు ఏకధాటిగా కురుస్తుండడంతో జనజీవనం ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. ఒకవైపు వినాయక చవితి పండుగ సంబరాల్లో ప్రజలు ఉండగా మరోవైపు భారీ వర్షాలతో అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో మంచిర్యాల చౌరస్తాలోని శివాజీ చౌక్ తో పాటు ఇందిరానగర్,జి ఎన్ ఆర్ కాలనీ,డాక్టర్స్ లేన్,వైయస్సార్ నగర్, గాజులపేట్,విశ్వనాథ్ పెట్ బంగాల్పేట్,తదితర కాలనీలలో వర్షపు నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా నిర్మల్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రోడ్లన్నీ గుంతల మయంగా తయారు కావడం,ఇష్టారించిన ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం తో వరద నీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాకే తలమానికంగా ఉన్నటువంటి గొలుసు కట్టు చెరువులలో కొంతకాలంగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడం,అలాగే మరికొందరు కందకాలు,డ్రైనేజీలపై నిర్మాణాలు చేపట్టడంతో వర్షపునీరు ఎటు పోక, ఎక్కడికక్కడే వరద నీరు నిలిచి పోవడంతో పట్టణమంతా చెరువులా తలపిస్తుంది. సంవత్సరాల నుండి ఇదేవిధంగా వర్షాకాలంలో జిల్లాలో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వాలు,పాలకులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలో పరిస్థితి మరీ దీనంగా ఉంది. పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలం వచ్చిందంటే కాలనీవాసుల కంటికి కునుకు లేకుండా పోతుంది. అదేవిధంగా ఇందిరానగర్(తూర్పు) కాలనీలో వర్షపు నీరు ఎటు పోక ఇండ్ల చుట్టూ చేరుచుండడంతో ఆ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ తో పాటు రోడ్ల నిర్మాణాలు సరిగ్గా లేకపోవడంతో వర్షం నీరు ఎక్కడికక్కడే నిలిచి ఉండడంతో కాలనీవాసులు బయటికి వెళ్లడానికి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న కేవలం వర్షాకాలం వచ్చినప్పుడు మాత్రమే ఆగమేఘాల మీద పాలకులు,అధికారులు వెళ్లి చూస్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి శాశ్వతంగా చొరవ చూపడం లేదని జిల్లా ప్రజలు అంటున్నారు. ప్రతి సంవత్సరం నిర్మల్ పట్టణాన్ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్న ప్రభుత్వాలకు పట్టింపు లేదని అంటున్నారు. వర్షాకాలం అయిపోయిందంటే సమస్యను మర్చిపోవడం తప్ప,శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ములుగుకు మూడో స్థానం

- ప్రభుత్వం నుండి ప్రశంసాపత్రం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం
- నెరవేరుతున్న ఇల్లు లేని పేదల సొంతింటి కల
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, ఆగష్టు 28(జనంసాక్షి) : నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతం గా జరిగేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మొదటి విడత మరియు రెండవ విడత లో42 శాతం గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ ఆగష్టు మాసము లో రాష్ట్ర స్థాయి లో ములుగు జిల్లాకు మూడవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశంసాపత్రం, ల్యాప్ టాప్ ని గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ, సిహెచ్ మహేందర్ జి తో కలిసి పీడీ హౌసింగ్, యస్ సూర్య నారాయణకి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి మన జిల్లా ను రాష్ట్ర స్థాయిలో మంచి స్థానం లో నిలబెట్టెందుకు ప్రజా ప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ లు, ఎంపీవో లు, పంచాయతీ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.



## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

- పాలకుర్తిలో రాస్తారోకో
- పోలీసుల జోక్యంతో విరమించిన రైతులు

పాలకుర్తి, ఆగస్టు 28(జనంసాక్షి) : యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వివిధ గ్రామాల నుంచి రైతులు తరలివచ్చి రాస్తారోకో చేశారు. దీంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను రైతులు నిలిపివే యడంతో రాకోపోకలు స్తంబించి పోయాయి. సుమారు అర్ధగంట పాటు ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై పవన్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడిన ప్పటికి ససేమిరా అన్నారు. యూరియా ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. రేపటి వరకు యూరియా అందుబాటులోకి రాదని రెండు రోజులు ఓపిక పట్టండి ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున ఇప్పిస్తానని ఎస్సై పవన్ కుమార్ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి శరత్ చంద్ర తో ఫోన్లో మాట్లాడగా, ఇప్పటి వరకు మండలానికి 15 వందల టన్నుల యూరియాను రైతాంగానికి పంపిణీ చేశామని వివరణ ఇచ్చారు.

## విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా కార్యదర్శిగా చీర్లవంచ రమేష్ చారి



**మహదేవపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి):** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సం ఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చీర్లవంచ రమేష్ చారి నియమితులైనట్లు రాష్ట్ర అధ్యక్షు డు ఎర్రోజు బిక్షపతి గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారని తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ చారి మాట్లాడుతూ. తన పై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తి ంచి సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నా నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి. ఇంకా శ్రీనివాస్ చారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ



**నేరడిగొండ ఆగస్టు28(జనంసాక్షి):** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం రోజున జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేష్ కుమార్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నిర్వహించే ఆన్లైన్ క్లాసెస్‌లను బోధన తరగతి గదులను తిరిగి పరిశీలించి విద్యార్థుల పలు సమస్యలను బోధించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు పట్టిక,సంబంధిత రికార్డులను పరిశీలించారు. జరగబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధత చేయాలని,హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అధ్యాపకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షబానా తరాన్నుమ్ అధ్యాపకులు సుభాష్ ప్రవీణ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పోలీసుల బందోబస్తూ గణేష్ ఉత్సవాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



**అదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):** గణేష్ నవ రాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని బుదవారం నుంచి జిల్లాలో ప్రారంభం అయిన గణేష్ ఉత్సవాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులతో కలిసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులతో కట్టుదట్టమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం పట్టణంలో ఎస్పీ స్వయంగా గణేష్ ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ నిఘా పెట్టారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నంది రామయ్య



**ఖానాపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి):** అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నంది రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర ప్రథమ మహా సభలలో ఈ బాధ్యత అప్పగించినట్లు వివరించారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించడంతో మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు

- పలుచోట్ల వరదకు కొట్టుకుపోయిన రోడ్లు





**సారంగాపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి):** ఉమ్మడి నిర్మల్ జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండల పరిధిలోని నిర్మల్ నుండి స్వర్ణ రహదారి మార్గం ప్రమాదకరంగా మారింది. బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలతో రహదారి మార్గంలోని పలు వాగులు ఉధృతంగా ప్రవహించడం మూలంగా ధని ,సారంగాపూర్, చించోలి ఏం,పెండల్దారి వంజర్, ప్రాంతంలోని రోడ్డు భారీ పరిమాణంతో కోతకు గురైంది. రోడ్డుకు ఒక వైపు అధిక భాగం కోతకు గురికావడం మూలంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. వర్షం పరిస్థితి ఇలాగే కొనసాగితే నిర్మల్‌బి స్వర్ణ రోడ్డు మార్గంలో పూర్తి స్థాయిలో రవాణాకు ఆటంకం కలిగే పరిస్థితులున్నాయి. అంతే కాకుండా ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచే పరిస్థితులు నెలకొని ఉన్నాయి,భారీ వర్షం కురవడంతో సారంగాపూర్, చించోలి వంతెన సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది అదేవిధంగా పంటలు నీట మునిగిపోయాయి. సోయా పత్తి, వరి,పంటలు నీట మునిగిపోవడంతో నెలకొరిగి పోయాయి భారీ వర్షానికి పంటలు దెబ్బతినడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నెరడిగొండ ఆగస్టు 28 (జనంసాక్షి):** అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం రోజున జిల్లా వ్యాప్తంగా ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అత్యంత భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని పలు కాలనీలు నీట మునిగిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాలనీల్లో పర్యటించారు. మండలంలోని పలు గ్రామాలోని కాలనీలు నీటిలో మునిగి ప్రజలు అవస్థలు పడ్డారు. ఎమ్మెల్యే పలు ఇండ్లను పరిశీలించారు. ఆయా గ్రామాల బ్రిడ్జిలు డ్రైనేజీ లను పరిశీలించి ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ పెంట రమణ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకచవితి



**బెల్లంపల్లి, ఆగష్టు 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద బుధవారం వినాయకచవితి వేడుకలు వైభవంగా జరిగాయి. ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరిల ఆధ్వర్యంలో విగ్రహ దాతలు ముత్యాల సంగీత,నాగరాజు, మోక్షిత్, రుద్రాన్ష్ కుటుంబీకులు, దాతలు భక్తుల సహకారంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పూజారి అర్చకులు దుద్దిల్ల మాధవకృష్ణశర్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి, సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

**– అన్నదానం చేద్దాం రండి.**

ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు విగ్రహ దాతలు, భక్తులు దాతలు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## బెల్లంపల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**బెల్లంపల్లి, ఆగష్టు 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భక్తులు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. వినాయక చవితి సందర్బంగా నవరాత్రులు లాంభోదరుడు ప్రత్యేక పూజలు అందుకోనున్నాడు. బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దేవు ని ప్రార్థించారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో విఘ్నాలని తొల గాలని విఘ్నేశ్వరుని ప్రార్థించారు. విఘ్నాలు తొలగించే గణనాథుని ప్రజలంతా తమ ఇండ్లలో భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమ ఇండ్లలో గణేష్ నవరాత్రులు జరుపుకుని లంబోదరుని ఆశీర్వాదం పొందాలని అన్నారు.

## జితేందర్ రెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



**బచ్చన్నపేట ఆగస్టు 28 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సమేతంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జితేందర్ రెడ్డి ని ఆశీర్వదించారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు నాకు ఆదర్శమని నేను చేస్తున్నటువంటి ప్రతి సహాయం ఎమ్మెల్యేను ఆదర్శంగా తీసుకొని చేస్తున్నానని ఇక ముందు కూడా గ్రామ ప్రజలకు సేవ చేయడంలో ముందుంటానని అన్నారు.

## రోడ్డు పైకు చేరిన వాగు నీరు నిలిచిన రాకపోకలు



**కాళేశ్వరం , ఆగస్టు 29,(జనంసాక్షి):** బుధవారం కురిసిన భారీ వర్షాలకు ఎల్లంపల్లి, కడెం ప్రాజెట్ల గేట్లు లేపి నీటిని దిగువకు వదలడంతో భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం –కాళేశ్వరం ప్రధాన రహదారిలో గల చంద్రుపల్లి వాగు ఉప్పొంగి గురువారం రాకపోకలు నిలిచిపోయాయి. అటు కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమానికి వరద నీరు వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రాణహిత నదుల ప్రవాహం పెరిగి పుష్కర ఘాట్లను ఆనుకొని వరద నీరు ప్రవహిస్తుంది. ప్రజలు భక్తులు అప్రమత్తంగా ఉండా లని అధికారులు సూచించారు.

# గూడూరులో ఘనంగా వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం

• మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్

**గూడూరు,ఆగస్టు28(జనంసాక్షి):** వికలాంగుల హక్కుల పోరాట సమితి సంఘంను స్థాపించి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం గూడూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సంఘంను స్థాపించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. వికలాంగులు రాజకీయంగా అభివృద్ధి చెంది,అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే నేడు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,గీత,చేనేత కార్మికులు మంద కృష్ణ పోరాట ఫలితమే వీరందరు 2016 రూపాయల పింఛన్ తీసుకుంటున్నారని వారు కొనియాడారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించినప్పటి నుండి మందకృష్ణ వికలాంగుల హక్కుల పోరాటం కోసం దశలవారీగా ఎన్నో ఉద్యమా లు చేశారని, వికలాంగుల సంక్షేమం



కోసమే మంద కృష్ణ మాదిగ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బూడిగే శ్రీరాములు, సంపత్, జావేద్ పాషా, శ్రీకాంత్,సమ్మట కొమ్మలు, పెద్ద సాంబయ్య, పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన

• వాణి హై స్కూల్

**బచ్చన్నపేట ఆగస్టు 28 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా వాణి హైస్కూల్ ఉపాధ్యాయులు. విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత చేతుల మీదిగా విగ్రహాల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చతుర్థి హిందువుల పవిత్రమైన పండుగ, అని ఈ సందర్భంగా ప్రతి గ్రామములో ప్రజలు వీధి వీధిన వినాయక విగ్రహాలు ప్రతిష్టించి నవ రాత్రులు నిష్టతో పూజించి నిమజ్జనం చేస్తారు,




కావున ఈ విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసినవి ఉపయోగించడము వలన నీటి కాలుష్యము పెరిగిపోయి జలచరాలు అంతరించి పోయే ప్రమాదం ఉంది, అలాగే ఆ నీటిని పంటలకు ఉపయోగించడం వలన పంటలకు నష్టము వాటిల్లడమే కాకుండా పర్యావరణానికి హాని కలుగుతుంది కావున విద్యార్థులకు మరియు ప్రజలకు చైతన్యం కలిగించడానికి ఈ మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేయడం వలన కొంతవరకు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను వాడాలని తెలియ చేశారు, ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాబు, షారూక్, వినయ్, స్వాతి, శ్రీలత, మౌనిక, వాణి, భవాని , విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ గొర్ల అఖిల్ అరెస్టు

**బెల్లంపల్లి, ఆగస్టు 28, (జనంసాక్షి):** రౌడీ షీటర్ గొర్ల అఖిల్ ను బుధవారం అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు తెలిపారు. ఈనెల 26న బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద దత్తాత్రేయ మెడికల్ షాపుల ముందు ఒక వ్యక్తిపై హత్యా ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలో రౌడీ షీటర్ ను అరెస్ట్ చేసినట్లు సీఐ వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26న మధ్యాహ్నం నిందితుడు దత్తత్రేయ మెడికల్ షాపు లో పనిచేస్తున్న చొక్కాల సతీష్ అనే వ్యక్తిని బయటకి రమ్మని చెప్పి అతని తో గొడవపడి బండ రాయితో తలపై కొట్టి తీవ్రంగా గాయపరచినాడని, అంతే కాకుండా క్రింద పడవేసి గొంతు పై కాలు పెట్టి హత్యా ప్రయత్నం చేశాడన్నారు. భయంతో చొక్కాల సతీష్ అక్కడి నుండి తప్పించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడన్నారు. కాగా చొక్కాల సతీష్ గతంలో తన స్నేహితుడు తిరుపతికి రెండు లక్షలు అప్పుగా ఇవ్వగ, అవి ఎందుకు తిరిగి అడుగు తున్నావు, మళ్ళీ అడిగితే చంపుతా అని బూతులు తిడుతూ తీవ్రంగా గాయపరిచి, హత్యా ప్రయత్నం చేశాడన్నారు. నిందితునపై భారత న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిందితుడు గొర్ల అఖిల్ కోసం గాలించగా అక్కడి నుండి పారిపోయాడని, నిందితుడి కోసం గాలిస్తుండగ, బెల్లంపల్లి బస్టాప్ వద్ద పట్టుకొని




జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. నిందితుడైన గొర్ల అఖిల్ పై గతంలో బెల్లంపల్లి 2 టౌన్, ఇతర పోలీస్ స్టేషన్లలో 6 కేసులు నమోదై ఉన్నాయన్నారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ పట్టణంలో అసాంఘిక చర్యలకు పాల్పడిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ఎవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితిని ప్రశాంతముగా జరుపుకోవాలని, ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకొని అవసరం అయితే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వర్షానికి నీట మునిగిన కాలనీలు

• సందర్శించిన తహసీల్దార్ బత్తుల విశ్వంబర్





**దస్తురాబాద్, ఆగస్టు 28 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని బుట్టాపూర్ గ్రామంలో కొన్ని కాలనీ లు జలమయం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సంఘటన స్థలానికి వెళ్లి కాలనీ వాసులతో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ వర్షానికి వాగు పొంగి కాలనీలకు నీరు రావడంతో కాలనీ మొత్తం నీటితో నిండి పోయిందని, దీని వల్ల ఇళ్ల లోకి నీరు వచ్చి ఇంటి లోపలి సామాను మొత్తం తడిసి ముద్దయిందని ఆయ న అన్నారు. కాలనీ వారితో మాట్లాడి జేసీబీ సహాయంతో వాగుకి గండి కొట్టి నీటిని వేరే పక్కకు పంపండంతో కాలానికి నీటి ప్రవాహం తగ్గిందని ఆయన అన్నారు. నీటి ప్రవాహం తగ్గే వరకు అక్కడే కాలనీ వాళ్లతో ఉన్నామని ఆయన అన్నారు. గ్రామస్తుడు నరేష్ మాట్లాడుతూ అధిక వర్షం కారణంగా వాగు పొంగి కాలనీలకు నీరు రావడంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ మా ఊరికి వచ్చి మోకాలు వరకు వచ్చిన నీటిలో మాతో పాటు ఉండి సమస్యను పరిష్కారం చేపించారని తెలిపారు. గ్రామస్తుల అందరి తరుపున ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

## భారీ వర్షం పొంగుతున్న వాగులు వంకలు



**బోథ్, ఆగస్టు 28(జనంసాక్షి):** అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతుంది. దీంతో అధికార యంత్రం అప్రమత్తం అయింది.. బోథ్ మండల వ్యాప్తంగా వాగులు,వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో వివిధ గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి... వాగులు ఉధృత్నగా ప్రవహిస్తుండటంతో గత రాత్రి ధనుర్(బి) గ్రామంలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి గల్లంతు అయి అనంతరం సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం పోలీసులు పహారా కాస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రజలను బోథ్ సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ శ్రీ సాయి ఆధ్వర్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## ఘనంగా 18వ ఆవిర్భావ వికలాంగుల దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** ఘనంగా 18వ ఆవిర్భావ వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ పాల్గొని. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సెప్టెంబర్ 9న జరగబోయే వికలాంగుల కు ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్దేశంతో నిర్వహించే మహా గర్జన అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పెన్షన్ పెంపు పై ఎలాంటి మాట మాట్లాడడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా వికలాంగుల పోరాట సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నీట మునిగిన పంట పొలాలు



**దస్తురాబాద్, ఆగస్టు 28 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రానికి చెందిన పలువురు పంట పొలాలు నీట మునిగి పంటలు కొట్టుకుపోయాయని రైతులు వాపోయారు. వర్షాలకు వాగులు, చెరువు లు పొంగి పంట పొలాల్లోకి మల్లడంతో పంట పొలాలు మొత్తం నీట మునిగి పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నీట మునిగిన పంట వల్ల రైతులు చాలా వరకు నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## దుర్గాదేవి నూతన మండపం ప్రారంభోత్సవం



**కడెం: ఆగస్టు 27(జనం సాక్షి)** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో దుర్గాదేవి నూతన మండపం కట్టడం పూర్తయిన సందర్భంగా వినాయక చతుర్థిని పురస్కరించుకొని, దుర్గాదేవి మండపాన్ని అర్చకులు రేవంత్ శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం రోజున గ్రామ విడిసి పెద్ద మనుషుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వీడిసి పెద్దలు మాట్లాడుతూ... గ్రామాన్ని అభివృద్ధిలో ఇలాగే మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు రత్నాల రాజేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ గౌడ్, క్యాషియర్ సంగం చంద్రశేఖర్ పటేల్, మాజీ విడిసి అధ్యక్షుడు ఎస్కే అహ్మద్, వీడిసి సభ్యులు నీలి అరవింద్, సిహెచ్ గంగన్న, పీలి రాజేందర్, నేరెళ్ల రవి, బుర్ర గంగన్న, గొల్లపల్లి రవి, మాసం కుమార్, తొట్ల మల్లికార్జున్, సిహెచ్ లచ్చన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హంగు అర్బాటాలతో కొలువుదీరిన గణనాథులు



**గూడూరు,ఆగస్టు28(జనంసాక్షి)** :వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని గూడూరు మండలంలో 42 గ్రామ పంచాయతీలలో హంగు ఆర్భాటాల మధ్య,భక్తి శ్రద్ధలతో కొలువు దీరిన గణనాథులు.గత వారం రోజుల నుండి వరంగల్,నర్సంపేట, మహబూబా బాద్,కేస సముద్రం, నెక్కొండ,ప్రాంతాలకు వెళ్లి గణనాధుని విగ్రహాలను కొనుగోలు చేసి,వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాలలో,తండాలలో, వాడవాడల, గల్లీలలో, డీజీలతో,బ్యాండ్ మేళాలతో, పిల్లలు,పెద్దలు,డ్యాన్సులు వేసుకుంటూ అందరూ కలసి మండపాల వద్దకు తీసుకెళ్లి,భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించి,ఓ బొజ్జ గణప య్యా... దయతో మాపై కరుణించవయ్యా అంటూ పళ్లు,పాలు,పూలతో గణనాధుడికి పూజలు చేసి,మీ ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధించాలని,సకల సంతోషాలను ప్రసాదిం చాలని,సకల విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు,అష్టైశ్వర్యాలు,గూడూరు మండల ప్రజలపై ఉండాలని వేడుకొంటూ, గూడూరు మండలం ఏపూరు గ్రామంలో వినాయకుని మండపం వద్ద భక్తులు అధిక సంఖ్యలో హాజరై గణనాధునికి పూజలు నిర్వహించారు.

## మరుగుదొడ్ల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలి



**శాయంపేట, ఆగస్టు 28 (జనం సాక్షి)** శాయంపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ లో ఉన్న టువంటి మరుగుదొడ్లు సౌకర్యవంతంగా లేకపోవడం వలన బస్టాండ్ ఆవరణంలో బహిరంగ మల ,మూత్ర విసర్జన చేయడం మూలంగా దుర్వాసన తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బహుజన సంక్షేమ సంఘం (బి ఎస్ ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ అన్నారు. బస్టాండ్ ఆవర ణంలో మరుగుదొడ్లు కట్టినప్పటినుండి ఇప్పటి వరకు అసౌకర్యవంతంగానే మిగిలిపోయాయని, బస్టాండ్ ఆవరణంలో చెత్తా,చెదారం వ్యర్థాలు వేయడం మూలంగా దుర్వాసనతో ఇబ్బంది పడు తున్నారని తెలిపారు. ఈ మరుగుదొడ్లు నిరుపయోగంగా, సౌకర్యవంతంగా లేకపోవడం వలన శాయంపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే సంత కు వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వర్షాలు తీవ్రంగా పడటం మూలంగా బస్టాండు చుట్టుప్రక్కల ప్రదేశాలు వ్యర్థాలతో నిండి అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య

**మల్హార్, ఆగష్టు 28(జనంసాక్షి)**భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలం లోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బియ్యాని లక్ష్మయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న పిఏసిఎస్ ఛైర్మన్ ఇప్పమొండయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అధైర్య పడద్దు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో జక్కుల వెంకటస్వామి,అద్వల మహేష్, రాజునాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్ట్ 28 (జనంసాక్షి)** .అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది. అలాంటి అన్నదానం చేయడంలో మేము ఉన్నామంటూ అంజని పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రుల లో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది.ఈ సంవత్సరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం అంజని పుత్ర చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం నాడు అంజని పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ కార్యాలయంలో వరసిద్ధివినాయక మండలిలో కొలువుదీరిన ఆ విఘ్నేశ్వరుడి సన్నిధిలో 2 వేల మందికి అన్నదాన తీర్థ ప్రసాదాలు అందించారు. అన్నదానంలో పాల్గొన్న ప్రజలు అన్నదాత సుఖీభవ అంటూ భక్తులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ... అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని. సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు తప్పకుండా చేపడుతున్నామని, మా సంస్థ అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందని పేర్కొన్నారు . .అన్నదానంలో పాల్గొన భక్తులు ఆశీర్వదిస్తే అంతకన్నా మించిన సంతృప్తి లేదని అన్నారు . ఈ కార్యక్ర్మం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేనీ కిషన్, కాసర్ల సదాందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.అన్నదాన వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ భక్తులకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేసారు.నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు.. చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు.. వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో రుచికరమైన వంటకాలు వడ్డించారు. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో బురద సమస్య పరిష్కారం



**ఆత్మకూరు, ఆగస్టు 28( జనం సాక్షి)**:మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల పరిసరాలు వరుస వర్షాలతో బురదమయంగా మారి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేత బుస శివ స్పందించారు. విద్యార్థుల కష్టాలు గమనించిన ఆయన స్వయంగా ముందుకొచ్చి ఉచితంగా స్టోన్ డస్ట్ పోయిం చి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా మార్చే పనిని చేపట్టారు.ఈ సందర్భంగా బుస శివ మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు చిన్న సమస్యనైనా పరిష్కరించడమే ప్రజా సేవకుడి కర్తవ్యం అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెరఅనిత,అధ్యాపకులు, విద్యార్థులు ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బోడ తండాలో దోమల మందు పిచికారి

**చెన్నారావుపేట, ఆగస్టు 28(జనం సాక్షి)**: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆదేశాల మేరకు నర్సంపేట పిపి యూనిట్ డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ దోమల మందును పిచికారి చేయించారు. జల్లి గ్రామంలోని బోడతండాలో ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రాగా తండావాసులకు అవగాహన కల్పించారు. సీజన్ కు అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కావున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషితము గాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది సహాయముతో ఇండోర్ స్ప్రే, అవుట్ డోర్ స్ప్రే చేయించారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సిబ్బందికి తెలిపి వారి సహాయం ద్వారా తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు కవిత, శివాజీ, లలిత, ఆశ కార్యకర్తలు సునీత, లలిత, పద్మ, రేణుక, రాధ, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూరులో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**భీమదేవరపల్లి:ఆగస్టు 28 (జనం సాక్షి)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనిముల్కనూరులో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. గ్రామమంతా పండుగ ఉత్సాహం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు గణపతి మండపానికి తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.యువ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో అలంకరించారు. మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, మంగళహారతుల శబ్దంతో వేదిక మార్మోగిపోయింది. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన ఒక వృద్ధురాలు మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా మా ఊరిలో ఇంత అద్భుతంగా జరిగే గణపతి ఉత్సవాలు వివేకానంద యూత్ వల్లే సాధ్యమవుతున్నాయి. పండుగ రోజులు వచ్చినట్టే అనిపిస్తోంది. మన కుటుంబమంతా స్వామి ఆశీస్సులు పొందాలని ప్రతి సంవత్సరం ఎదురుచూస్తాం అని అన్నారు.అలాగే ఒక వృద్ధుడు మాట్లాడుతూ ఇవాళ్టి తరం యువకులు కేవలం వినోదంలో కాకుండా భక్తి, సంప్రదాయం వైపు ఆకర్షితులవుతున్నారు. భక్తి సింధువుగా నిలుస్తూ ఊరికి ఆదర్శం చూపుతున్నారు. వీరి ఉత్సాహం చూడగానే మనమూ ఆనందపడతాం అని అభిప్రాయపడ్డారు.ముప్పై ఏళ్లుగా నిరంతరాయంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్న వివేకానంద యూత్ సభ్యులు గ్రామ ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకలుగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనాథ్,శ్రీధర్, యుగేందర్, విజయ్, అభినయ్,లోకేష్, విగ్నేష్,చాణక్య, లోహితాక్ష్,లడ్డు, అక్షయ్,సుకృత్,లలిత్ వర్మ, సమ్మయ్య తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# సోషల్ మీడియా నాయకులు చినపెల్లి అజయ్‌నీ అభినందించిన

## మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి , ఆగస్టు 28 ( జనం సాక్షి)**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా నాయకులు చినపెల్లి అజయ్ ఇటీవల పర్వతగిరి రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాన్ని సోషల్ మీడియా లో పోస్ట్ చేయగా.. అ పోస్ట్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పోస్ట్ ని తన సోషల్ మీడియా లో పెట్టుకున్నారు ... ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నపెల్లి అజయ్ కు ఫోన్ చేసి అభినందించారని మండల సోషల్ మీడియా నాయకులు చిన్న పెల్లి అజయ్ తెలిపారు. మండలంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్పందించి ప్రజలకు రైతులకు న్యాయం కోసం బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు. మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేయగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు, అది చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తనకు ఫోన్ చేయడం సంతోషంగా ఉందన్నారు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిని



**పర్వతగిరి ఆగస్టు 28 (జనం సాక్షి)**పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు, మాల్యాతాండ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస నాయక్ ప్రజా. ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అంధిన్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన అందరి అభిమాన నాయకుడు ఎం ఎల్ ఎ కేఆర్ నాగరాజు నాయకత్వంలో ప్రతి గ్రామంలో లబ్ధిదారులకు అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ తెలిపారు వైద్య విద్య కోసం మా నాయకుడు కేఆర్ నాగరాజు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మూడు కోట్ల 90 లక్షల పైచిలుకు రూపాయలు ముఖ్యమంత్రి విషయానిది తో పేదలకు అందించామని తెలిపారు గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏమాత్రం పట్టించుకోలేదని ఒక రేషన్ కార్డు గాని, గ్రామానికి ఇల్లు గాని, రెండు లక్షల రైతు రుణమాఫీ గానీ ఏమైనా అందించలేదని అన్నారు మా ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు మహిళల ను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు బడుగు బలహీన వర్గాల కోసం వర్ధన్నపేట నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడంలో మా నాయకుడి పనికి నిదర్శనం అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు రాబోయే రోజుల్లో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తామని, లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేపదకాలు అందిస్తామని శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు థోర్రి కుమార్ యాదవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువార్త, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ కుమార్ యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రామారావు చందు నాయక్ యుగంధర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుతల కృష్ణ, బూత్ కన్వీనర్లు ధ్వని సంపత్, మండ కుమార్, అక్కల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్, బిక్షపతి, వీరన్న, శ్రీనివాస్ వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏనుగులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి

# మోడీ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్తు ప్రైవేటీకరణను ప్రతికటిద్దాం

## ఖిలా వరంగల్ లో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన నాయకులు




**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 28(జనంసాక్షి):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణకు పూనుకుంటున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ అన్నారు. ఈరోజు 25 సంవత్సరాల క్రితం జరిగిన విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన ముగ్గురు వీరులకు ఈరోజు ఖిలా వరంగల్ పడమరకోట, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గంగుల దయాకర్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ రంగం రాష్ట్రాల జాబితాలో ఉండేదని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2023 చట్టం ద్వారా తన ఆధీనంలోకి తీసుకొని బడా పెట్టుబడిదారులైన కార్పొరేట్లు అంబానీ ఆదానీలకు విద్యుత్ రంగాన్ని అప్పగిస్తున్నదని ఆయన అన్నారు. 2000 సంవత్సరంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు ప్రపంచ బ్యాంకు జీతగాడిగా మారి విద్యుత్తు విద్యుత్తు ప్రైవేటీకరణకు పూనుకుంటే వామపక్ష విప్లవ పార్టీలు ప్రజాసంఘాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడిన పోరాడా పోరాడాయన్నారు విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో నిర్వహించారని వారు గుర్తు చేశారు చంద్రబాబు ప్రభుత్వం బషీర్బాగ్ సెంటర్లో విద్యుత్తు ఉద్యమకారులపై కాల్పులు జరిపి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిలను బలి తీసుకొని నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు జరిపిన జలియన్వాలాబాగ్ ఘటనను మరిపింప చేసిందని ఆయన అన్నారు. నేడు చంద్రబాబు మోడీ ఒక్కటై దేశ కార్పొరేట్లకు బహుళ జాతి సంస్థలకు సామ్రాజ్యవాద దేశాలకు తొత్తుగా మారిపోయి ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాబోవు రోజుల్లో మోడీ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడటమే వారికి , అందించే ఘనమైన నివాళులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల ప్రభాకర్, ఇనుముల కృష్ణ, అయిత యాకయ్య, బండి చంద్రమౌళి, ఎండి అక్బర్, రాజు దేవయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరికాదు

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి



**గణపురం ,ఆగస్టు 28 (జనం సాక్షి ):**అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన విధానం కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారంమండల కేంద్రంలోని వారసంత దగ్గర గత ప్రభుత్వం నిర్మించిన మా ఊరు సంత, పబ్లిక్ టాయిలెట్స్ సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టినారు. నేడు ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తేదార్ జెసిబి సహాయంతో వాటిని ధ్వంసం చేయగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలోనాయకులు సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ని ఆపి హెచ్చరించడం జరిగింది . ఎ లాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన గుత్తేదారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే దురుద్దేశంతో వీటిని ధ్వంసం చేయడం సరైన విధానం కాదని స్థానిక మండల వాసిగా అభివృద్ధికి మా పార్టీ పూర్తి సహకారం ఉంటుందని, కానీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, రామంచ భద్రయ్య, గంధం ఒ ధాకర్, పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, నాయకులు ఎల్లబోయిన భద్రయ్య, మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, సింహాచలం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**చెన్నారావుపేట, ఆగస్టు 28(జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని బిజెపి నాయకులు పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన బిజెపి మండల కోశాదికారి బాదావత్ సంతోష్- సింధుల నానమ్మ బాదావత్ సువాలి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి భవాని- రఘు, కోరె మల్లయ్య, కోరె రాకేష్, బాదావత్ సంతోష్, లావుద్య శివ, భూక్య నవీన్, బాదావత్ నరేష్, బాదావత్ రవి, బాదావత్ భద్రు, ఇస్లావత్ రాజేందర్, బాదావత్ సంతోష్, శశిందర్, భూక్య వినోద్, పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రదర్శన



**కాసిపేట ఆగస్టు 28 ( జనం సాక్షి )** కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను గురువారం ప్రదర్శించారు. సర్పంచ్ వార్డ్ మెంబర్ల, ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచా యతీల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబి తాను మరియు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాల ను కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, ఎం పి ఓ, షేక్ సప్తర్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ సహాయకులు తిరుపతి, పాల్గొన్నారు

# పార్టీ అధ్యక్షుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, ఆగష్టు 28, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణను బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరామర్శించారు. బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ సత్యనారాయణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరగా కోలుకోవాలని స్వాంతన పలికారు. వైద్య చికిత్సల కోసం ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి మండల అధికార ప్రతినిధి బత్తుల , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- మినాలాపురం ఎల్లయ్య



**బచ్చన్నపేట ఆగస్టు 28 (జనంసాక్షి):** 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని జరిగిన పోరాటంలో బషీర్బాగ్ విద్యుత్ అమరవీరులకు సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు మినీలాపురం ఎల్లయ్య మాట్లాడుతూ. .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కదిలించిన ఉద్యమానికి విద్యుత్ అమరవీరుల పోరాటం పూతమిచ్చిందన్నారు. రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి లను చంద్రబాబు ప్రభుత్వం పొట్టన పెట్టుకుని నేటికీ 25 సంవత్సరాలు గడిచిన అమరవీరుల స్ఫూర్తి వామపక్ష ఉద్యమానికి ప్రజా పోరాటాలకు నిలువుటద్దమన్నారు. అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోదాసు సుధాకర్. గంగారబో యిన సమ్మయ్య.ఉప్పల గాలయ్య. రాళ్ల బండి కనకాచారి.కొమ్ము శిరీష. సీనియర్ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులు తాసిల్దార్‌కు వినతి పత్రం

**మహా ముత్తారం ఆగస్టు 28 (జనంసాక్షి):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. గురువారం బ్యాంక్ మేనేజరు లబ్ధిదారులకు మోసం చేసిన విషయం పట్ల ధర్నా నిరసన అనంతరం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్ కు దళిత సంఘాలు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొప్పుల చంద్రక్క, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచులో ఆర్ అండ్ బి కల్వర్టు



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 28(జనంసాక్షి):** రాజోలు నుండి స్టేషన్ గుండ్రాతిమడుగు వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు కు చెందిన కల్వర్టు ప్రమాదపు అంచులో ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. స్టేషన్ కుంట అలుగు పారకం కల్వర్టు పూర్తిగా ప్రమా దకరంగా మారిందని, ఎవరైనా బయ్యారం వైపు గాని స్టేషన్ గుండ్రాతి మడుగు వెళ్ళే ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లగలరు. అలాగే బారి వాహనములు వెళ్ళటానికి అవకాశం లేనందున వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికా రులను రాజోలు గ్రామ ప్రజలు పోలంపల్లి తండా ప్రజలు కోరుతున్నారు.

## బురద రోడ్డును బాగు చేసుకున్న యూత్ సభ్యులు



**చెన్నారావుపేట, ఆగస్టు 28 (జనంసాక్షి):** బురద రోడ్డును యూత్ సభ్యులంతా కలిసి బాగు చేసుకున్నారు. మండలంలోని శంకరం తండా గ్రామ శివారులోని వాయిల్ తండాకు వెళ్లే రహదారి వర్షా ల కారణంగా బురదమయంగా మారింది. దీంతో పాలకులు ఎవ రు పట్టించుకోకపోవడంతో యూత్ బాధ్యులంతా కలిసి మొరాన్ని పోసుకొని బాగు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బోడ నరేష్, ఉపాధ్యక్షులు జరుపుల నవీన్, కార్యదర్శి హాలావత్ రమేష్, పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా కొలువుదీరిన గణపతులు

- రెండవ రోజు వినాయకుడికి ప్రత్యేక పూజలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 28 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక చవితి పురస్కరించుకొని మొదటి రోజు బుధవారం మండపాలలో గణపతులు కొలువు తీరారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ భక్తులు మండపాలు ఏర్పాటు చేసు కుని భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు బుధవారం, రెండో రోజు గురువారం అర్చకులు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలోహాజరై పూజాకార్యక్రమాలలో పాల్గొని తాము కోరిన కోరికలు నెరవేరాలని గణనాథు దుని వేడుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. మండ లంలోని తాటికొండ గ్రామపంచాయతీ వద్ద యూత్ సభ్యులు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత శాగ శ్రీనివాస్ – రాధిక దంపతుల కూతురు శాగ రవళి,గణపతిమండప నిర్వహణసభ్యులు తాటికొండ రమేష్, పులిగిల్ల రాజు, తెల్జూరి దశరథం, మహేశ్వరం మధు, మహేశ్వరం బ్రహ్మం, పులిగిల్ల శ్రీనివాస్, తాటి కొండ తరుణ్, తాటికొండ రామకృష్ణ, నారోజు సాయి, నారోజు శ్రీను, తెల్జూరి హర్షవర్ధన్, తెల్జూరి యశ్వంత్, ముంత అశోక్, ముంత అరవింద్, బూరుగు వరుణ్, బూరుగు చరణ్,ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ తాటికొం డ రేణుక రమేష్, సీనియర్ రిపోర్టర్ నారబోయిన గోపాల్, సంధ్య, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా గోదాం సమీపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద అంగన్వాడిటీచర్,విగ్రహ దాత ధనలక్ష్మితో పాటు యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి సన్ ప్రీత్ సింగ్,
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,
- నిమజ్జన ప్రాంతాల పరిశీలన



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 28(జనంసాక్షి):** గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాలు అధికారులను ఆదేశించారు. గురువారం వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలసి వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, తగినంత క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కోట చెరువులో నిమజ్జనం నిషేదించబడినందున చిన్న వడ్డేపల్లి చెరువులో ఎక్కువ విగ్రహాలు వచ్చే ఆస్కారం ఉన్నందున నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బం దులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, రెవెన్యూ, జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్తు, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ పోరాట అమరుల సంస్మరణ దినోత్సవం



**భూపాలపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** విద్యుత్ పోరాట అమరల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటంలో తుపాకి తోటలకు బలయ్యారని గుర్తు చేశారు. అమరుల స్ఫూర్తితో కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.2023లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకువచ్చిందని, రైతుల మో టార్లకు మీటర్లు బిగించి రైతులను దోపిడీ చేయాలని సూస్తున్నదని అన్నారు. విద్యుత్ ను ప్రైవేటు పరం చేసి రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై పెనుభారం మోపేలా చూస్తున్నారని అన్నారు. విద్యుత్ ను కూడా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యుత్ పై కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జి. సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్, కె సతీష్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా నేరెళ్ల జోసెఫ్, ఏం విజేందర్,లావణ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, ఆగస్టు 28 (జనంసాక్షి):** రోడ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. గురువారం మండలంలోని పాపయ్యపేట, లింగగిరి గ్రామాలలో జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ లతో కలిసి రోడ్లను పరిశీలన చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో మమ్మురంగా రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నూతన అంతర్గత రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి హామీ, ఇతర నిధులతో రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు , గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో ప్రజల సుఖ, సంతోషాలు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి)** బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో గడిపారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతా ముందు మండలంలోని సలుగుపల్లి గ్రామం నుంచి బెజ్జూర్ మండల కేంద్రం వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు యూరియా ఎరువుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కేసీఆర్ పాలనాలు రైతు రాజ్యం ప్రజా సంక్షేమం అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు, మాటల గారెడితో ప్రజలను వంచిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యమంటే. ప్రజలు ఆశించింది వేరు .ప్రస్తుతం జరుగుతోంది వేరేది విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలనవైపు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు చూస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బి.ఆర్. ఎస్ జిల్లా కన్వీనర్ లెండు గురే శ్యాం రావు, నాయకులు హర్షద్ హుస్సేన్, కొంగ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల కాపరిని రక్షిస్తాం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,ఆగస్టు 28 (జనం సాక్షి)**నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం మునిపెల్లి గ్రామ ంలో బుధవారం వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్,ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు.ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు .కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,అదనపు ఎస్పి రాజేష్ మీనా,ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.

## మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద ప్రవహిస్తుంది



**భూపాలపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి)**జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా పొంగి పొర్లుతున్నాయి. రహదారులపై నీరు చేరిన చోట్ల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు, వాహనదారులు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ మోరంచపల్లి వాగు ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద ప్రవహిస్తోందని, ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న మార్గాల్లో ప్రయాణాలు జరగకుండా తగిన నియంత్రణ చర్యలలో భాగంగా ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలను అడ్డు పెట్టాలని ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం ఇచ్చే సలహాలు, సూచనలు కచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 9030632608 కంట్రోల్ రూముకు కాల్ చేయాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే వర్షాల కారణంగా పశువులు ప్రమాదానికి గురికాకుండా చూడాలని, వాటిని మేత కోసం బయటకు వదలకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారితీయొచ్చని హెచ్చరించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి నిరుపేదలకు వరం :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**చిట్యాల ఆగస్టు 28( జనంసాక్షి)** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజా ప్రభుత్వం లో నేరుగా లబ్దిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500లకే ఉచితగ్యాస్, రైతులకురెండు లక్షల రుణమాఫీ, రైతు బంధు,200యూనిట్ల వరకు ఉచిత కరెంటును కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకొంరు, పుల్లూరి సతీష్, రాజ్ మహమ్మద్,మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల అందజేత




**భూపాలపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి):**రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి, గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలల్లో ఆయా మండలాల ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రేగొండ మండలంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 296 మంది కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 2,96,34,336 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆయా మండలాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది యువతులు సుఖసంతోషాలతో కొత్త జీవితాన్ని ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ అర్హులైన వారందరికీ సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. పేద, నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ కాళ్ళ చెప్పులరిగేలా తిరిగి అలిసిపోయారే, తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని,వారి కుటుంబ సభ్యులను జత చేయడం జరిగిందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఓటరు జాబితాపై సందేహాలు ఉంటే ఫిర్యాదులు చేయండి :ఎంపీడీవో కోట ప్రసాద్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి)** గ్రామపం చాయ తీలో విడుదల చేసిన ఓటర్ ముసా యిదా జాబితా పై ప్రజలకు ఎవరికైనా అభ్యం తరాలు ఉంటే ఫిర్యాదులు చేయవ చ్చుని కాగజ్ నగర్ ఎంపీడీవో కోట ప్రసాద్ అన్నా రు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 28 గ్రామ పంచాయ తీలకు సంబంధించిన వార్డు వారి ముసాయిదా ఫోటో ఓటర్ జాబితాను ఎంపీడీవో ప్రకటిం చడం జరిగింది. అన్ని గ్రామపంచాయతీలో ఓటర్ జాబితాలను సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల 28 వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీలకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

## గ్రామాలలో వార్డుల వారిగా ఓటర్ లిస్టల ప్రదర్శన

**చెన్నారావుపేట, ఆగస్టు 28 (జనం సాక్షి):** గ్రామాలలో వార్డుల వారిగా ఓటర్ లిస్ట లను (డ్రాఫ్ట్ పబ్లికేషన్) ప్రదర్శించారు. గురువారం మండలంలోని 30 గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఓటర్ లిస్టులను నోటి సుబోర్డుల పై అంటించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో కూడా నోటీసు బోర్డుపై ఓటర్ లిస్టును ప్రదర్శించారు.

## భారీ వర్షంతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు



**ఖానాపూర్ ఆగస్టు 28 (జనం సాక్షి)**ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం రెవెన్యూ, పోలీస్, విద్యుత్తు, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు నదీ పరివాహక ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సదర్మాట్ ఆనకట్ట సామర్థ్యానికి సమీపంలోకి రావడంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో సిబ్బందిని అప్రమత్తం చేశారు. భారీ వర్షాల కారణంగా ప్రవహిస్తున్న వరదనీటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. కాగా హైటెక్ సిటీ లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు దారి పూర్తిగా తెగిపోవడంతో పాఠశాలకు తాత్కాలిక సెలవు దినాలు ప్రకటించారు. పోలీసులు ఖానాపూర్ తర్లపాడు మార్గమధ్య%శీ%లో రోడ్ పై నీరు అత్యధిక%శీ%గా ప్రవహించడంతో వాహన రాకపోకలను భారీ గేట్లు ఏర్పాటుచేసి నిలిపివేశారు. అలాగే నదీ పరివాహ ప్రాంతాలలో జాలర్లు, పశువుల కాపరులు, రైతులు వెళ్లకూడదని అవగాహన కల్పిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా గ్రామాలలో అక్కడక్కడ ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి వరద నీరు అక్కడక్కడ చేరుతుంది. ఎంపీడీవో రత్నాకర్ రావు నివాసాలలోకి వెళ్లి ప్రజలకు పలు సూచనలు చేశారు. వరద ప్రాంతాలను తహసిల్దార్ సుజాత, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఎస్సై రాహుల్ గైక్వాడ్, తదితరులు ఉన్నారు.

## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు



**కడెం: ఆగస్టు 28(జనం సాక్షి)** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గురిజల రాజు అనే బాధితుడు తన పాస్పోర్ట్ ను బస్ లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 25 వ తారీకు రోజున గురిజల రాజు తన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి మెట్పల్లి పట్టణం నుండి ముంబయికి బస్ లో వెళుతున్న సమయంలో మార్గమధ్యలో తన %B%8806442 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగింది అని అన్నాడు. పాస్పోర్ట్ కోల్పోయిన అనంతరం ఆనాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదు అని అన్నాడు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదు అని బాధ పడ్డాడు. పాస్పోర్ట్ అధికారులు స్పందించి మరల కొత్త పాస్పోర్ట్ ఇప్పించగలరు అని గురజాల రాజు అధికారులను కోరుతున్నాడు.

## బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో గణపురంలో స్వచ్ఛభారత్



**గణపురం,ఆగస్టు 28 (జనం సాక్షి ):**మండల కేంద్రంలోని భూలక్ష్మి వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి దారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.అలాగే బుధవారం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని గుడివాడ ప్రాంతాల్లో చాలా ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో ఇది కేవలం ఊర కాలువను శుభ్రం చేయకుండా చెత్తాచెదారం పిచ్చి మొక్కలు పేరుకోవడం వల్ల వచ్చిన వరద నీరు కిందకు పోకపోవడం వలన ఇళ్లలోకి నీరు చేరిందని ఆయన అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో ఫోన్లో మాట్లాడి సమస్యను మళ్ళీ పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని కోరాడు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు , మండల మహిళా నాయకురాలు బొల్లం అరుణ,బిజెపి మండల నాయకులు మంథల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యానికి యత్నం,దాడి

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 28 జనంసాక్షి .**మద్యం మత్తులో ఓ వ్యక్తి ఇంటిముందు నివాసం ఉండే ఓ మహిళను ఇంట్లోకి పిలిపించి , ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసి అఘాయిత్యానికి పాల్పడడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ఆమె తిరుగుబాటు చేయడంతో దాడి చేసి కొట్టిన వ్యక్తిపై మందమర్రిలో కేసు నమోదైంది.మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫస్ట్ జోను కు చెందిన 55 సంవత్సరాలు గల మహిళను ఆమె ఇంటి ముందు నివాసముండే గంధం శ్రీకాంత్ (31)సింగరేణి ఉద్యోగి మద్యం మత్తులో తన ఇంట్లో పప్పు ఉడికిందా లేదా చూడటానికి బాధితురాలిని ఇంట్లోకి పిలిచి, ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసి ఆమెను ఇష్టం వచ్చినట్లు కొడుతూ, వెయ్యి రూపాయలు ఇస్తాను నేను చెప్పినట్లు విను లేకుంటే నేను చంపేస్తాను అని బెదిరించాడు. ఆమె భయంతో గట్టిగా అరవడంతో, దగ్గర్లో ఉన్న బాధితురాలి కోడలు వచ్చి నిందితున్ని పట్టుకొని చెట్టుకు కట్టేసి అనంతరం ఆ వ్యక్తి వెనుక గోడ దూకి పారిపోయాడు .ఈ సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమరి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే మురళీనాయక్ను కలిసిన బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు



**గూడూరు,ఆగస్టు28(జనంసాక్షి):**అదనంగా బ్రాహ్మణపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిగే సతీష్ గౌడ్ అన్నారు. గురువారం గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి,పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై వారితో చర్చించారు.ఈ సందర్భంగా బుడిగె సతీష్గౌడ్ మాట్లాడుతూ... పేదలు, గిరిజనులు అధికంగా ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని,గ్రామంలో అర్హులు అధికంగా ఉన్న నేపథ్యంలో అదనంగా మరికొన్ని ఇండ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణపల్లి గ్రామంలో చేపడుతోందని,ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా బ్రాహ్మణపల్లి గ్రామాన్ని సందర్శించాలని ఎమ్మెల్యే ను కోరనైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి శ్రీనివాస్,పూణెం యాకయ్య, బత్తుల రామన్న,జున్నూరి వెంకన్న, పబ్బోజు యాకాచారి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో నేటి ధర్నా వాయిదా

### ఫారెస్ట్ ఉన్నతాధికారులతో చర్చలు సఫలం
### జిల్లా ప్రజలకు మినహాయింపు



**ఏటూరునాగారం,ఆగష్టు 28(జనంసాక్షి).**గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బ్రతుకు జీవుడా అన, వాహనదారులపై ఫ్యాగ్ స్టాక్ పేరుతో ఏటూరునాగారం, పసర లో ఫారెస్ట్ అధికారులు చెక్ పోస్టులు (టోల్గేట్) లు ఏర్పాటు చేసిన దానిపై జిల్లావ్యాప్తంగా పోరాటాలు నిర్వహించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు స్పందించక పోవడంతో ఈనెల 29 అనగా రేపు ఏటూరునాగారం లో ఫ్యాగ్ స్టాగ్ వద్ద జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాలు మరియు బాధిత వాహనదారు లతో పెద్ద ఎత్తున ధర్నా, ఏది ఏమైనప్పటికీ మా ప్రాంతం లోని లోకల్ మండలాలకే అని అధికారులు చెప్పడంతో అలా కాదు జిల్లావ్యాప్తంగా అన్ని వాహనాలకు వర్తింప చేయాలని, అది ఒక ప్రైవేట్ వాహనాలకే కాకుండా టీఎస్ ఆర్టీసీ బస్సులకు కూడా మినహాయించాలని, అది లోకల్ అని నిరూపించుకోవడానికి ఆన్లైన్ ద్వారా ఒక అప్లికేషన్ ప్రింట్ చేసి ఆన్లైన్ అప్లికేషన్ ఫారెస్ట్ అధికారులు పంపాలని అప్పటి వరకు (నేటి నుండి) పక్కనుండి పంపడం కానీ, లేదంటే ప్రతి వాహనానికి చెక్ చేసి లోకల్ ములుగు జిల్లా వ్యాప్త వాహనాలు మినహాయించి మ్యానువల్ ద్వారా ఫ్యాగ్ స్టాక్ వసూలు చేస్తామని ఫారెస్ట్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అలా అమలు కాని పక్షంలో మా దృష్టికి తీసుకురమ్మని కూడా అధికారులు తెలియజేశారు. మేము పెట్టిన ప్రతిపాదనలు అన్నియు సానుకూలంగా స్పందించినందుకు సిపిఎం జిల్లా పార్టీగా అభినందనలు తెలియజేశారు. చర్చల సారాంశం ప్రకారం అమలు చేయకుండా విస్మరిస్తే తిరిగి పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తూ రేపు తలపెట్టిన ధర్నా, రాస్తారోకో ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా వాహనదారులు, ప్రజలు గ్రహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.ఈ చర్చల సందర్భంగా జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, గొంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా మరో అడుగు

### మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల
### స్టీల్ బ్యాంకుల పంపిణీతో పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం




**భీమదేవరపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి):**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్టీల్ బ్యాంకు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంభీమదేవరపల్లి మండలంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి స్మారకార్థం పొన్నం సత్తెయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో స్టీల్ బ్యాంకుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మంత్రి సతీమణి పొన్నం మంజుల స్వయంగా హాజరై దాదాపు 30 గ్రామాల మహిళా సమాఖ్య సంఘాలకు స్టీల్ బ్యాంకులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి పెద్ద ముప్పు.సమాజం అభివృద్ధి కోసం పచ్చద నం,పరిశుభ్రత కీలకం.ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా ఇలాంటి స్టీల్ బ్యాంకుల వినియోగం మరింత విస్తృతం కావాలి అని తెలిపారు .మా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని కోటీశ్వరుల దిశగా నడిపించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని ఆమె పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా రెడ్క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా భీమదేవరపల్లి మండలంలో ఎగరాలి అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏపిఎం వేణు,మహిళా సంఘంఅధ్యక్షులు,వివోలు, సీసీలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లె ఐలయ్య, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు,ఆదరి రవీందర్, పోగుల శ్రీకాంత్, డబ్బా శంకర్,మాచర్ల సదానందం,పచ్చ నూరి కరుణాకర్, ప్రజాప్రతినిధులు మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పరిసరాలు సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కడియం**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 28 ( జనం సాక్షి ) :**స్టేషన్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూ ర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఆకస్మికతనిఖీ చేశారు.ఈసందర్భంగా పాఠశాల పరిసరాలను, హాస్టల్ భవనాలను, కిచెన్, వాటర్ ప్లాంట్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టాయిలెట్స్, డ్రైనేజి, స్ట్రీట్ లైట్స్ మరమ్మతులకు ప్రతి పాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేయాలనీ సంబం దింత అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణా లు పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీవారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు చెప్పాలని సూచించారు. మీకు అన్ని రకాల వసతులు కల్పించె బాధ్యత తనదని, దానికి మీరు చేయాల్సింది బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలనిఅన్నారు.ఆదిశగా ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తిర్ణులు అయ్యేవిధంగా ఎప్పటి కప్పుడు ప్రోత్సాహించాలని అన్నారు. ఇంటర్ విద్యార్థులు ఎన్ఐటి, ఐఐటిలలో సీట్లు సాధించేలా శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలి

**టేకుమట్ల ఆగస్టు 28 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లె సోమనపల్లి అంకుశ పూర్ టేకుమట్ల మధ్యలో ఉన్న కల్వర్టుల ద్వారా ప్రజలు ప్రతి వానకాల సీజన్లో టేకుమట్లకు రావాలంటే కల్వర్టుల ద్వారా ప్రవహిస్తున్న వరద నీటిని దాటుకుంటూ రావాల్సిందే టూ వీలర్ వెహికల్స్ గాని ఫోర్ వీలర్స్ వెహికల్స్ గాని దాటాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ప్రజలు ప్రతి సంవత్సరం ఎంతో ఇబ్బంది పడుతున్నారు స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు వర్షాకాల ఇబ్బందుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం అనేక సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న దీని మీద ఎవరు దృష్టి పెట్టడం లేదు ఇప్పటికైనా స్పందించి దృష్టి పెట్టి సకాలంలో పనులు మొదలుపెట్టే విధంగా చూడాలని లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలియజేసారు.



## అహ్మద్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 28(జనం సాక్షి):** తెలంగాణ ముస్లిం జెఏసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యూసుఫ్ అలీ ఖాన్ తండ్రి మరణించగా ఎమ్మెల్యే మురళి నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటమని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఖలీల్,ఎడ్ల రమేష్, నజీర్,భూక్యాలక్ష్మి, బోడరవి తదితరులు ఉన్నారు.

## మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**ములుగు ప్రతినిధి, ఆగష్టు 28(జనంసాక్షి) :** మల్లంపల్లి మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈఎస్డీ గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు.

## తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 28(జనంసాక్షి) :** బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లంబాడి సమాజం ఆచార సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని తరతరాలకు అందించడం అభినందనీయమన్నారు. తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి సమాజ ప్రముఖులు గోవింద నాయక్, ఇతర పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెన నిర్మించి ప్రజలకు మేలు చేయండి : బీజేపీ

**టేకుమట్ల ఆగస్టు 28 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ సోమనపల్లి సుబ్బక్క పల్లి ప్రజల బాధలు రాజకీయ నాయకులకు ఎన్నికలు రాగానే కడుపులో తలపెట్టి..100 హామీలను గుప్పించి మీకు అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతామని నమ్మబలికి కాళ్లు చేతులు పట్టుకొని ఎన్నికల్లో నెగ్గాక ప్రజా సమస్యలను గాలికొదిలిస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంతోమంది ఉన్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ గ్రామాల ప్రజల చీకటి బ్రతుకులు మాత్రం మారడం లేదని బీజేపీ టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి అంకుశాపూర్, టేకుమట్ల గ్రామాల మధ్యన గల లో లెవెల్ వంతెనకు..సుబ్బక్కపల్లి నవాబుపేట గ్రామాల లో లెవెల్ వంతెనకు..నిధులు మంజూరు చేసి ఆ గ్రామాల మధ్యన హై లెవెల్ వంతెనలను నిర్మించాలని నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అంకుషాపూర్, టేకుమట్ల మధ్యన గల లో లెవెల్ వంతెనను పరిశీలించి ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే ఎంపీడీవో ఎమ్మార్వో ఏఈ డీ ఈ స్పందించి హై లెవెల్ వంతెన నిర్మాణ పనులు ప్రారంభించక పోతే బిజెపి పార్టీ తరపున మండలంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.


## బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి వార్షికోత్సవ వేడుకలు...



**నర్సంపేట, ఆగస్టు 28:( జనం సాక్షి) :** బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నర్సంపేట బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ మూడు వంశీకృష్ణ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొదటి సంవత్సరంలోనే 1100 మందికి నూతన ఎకౌంట్లను అందించినట్లు తెలిపారు. అంతేకాక నర్సంపేట బ్రాంచ్ లో గోల్డ్ లోన్స్, వెహికల్ లోన్స్, ఎడ్యుకేషనల్ లోన్స్, హెూమ్ లోన్స్ కూడా అందించినట్లు తెలిపారు. ఈ రెండవ సంవత్సరంలో కూడా నర్సంపేట బ్రాంచ్ తరపున ఖాతాదారుల సహకారంతో మరిన్ని విజయాలు సాధించి ముందుకు వెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఉమేష్, క్యాషియర్ వినయ్ సాగర్, క్లర్క్ సౌజన్య, గోల్డ్ అప్రైజర్లు బిక్షమాచారి, సందీప్, డీఎస్సీ కేశబోయిన వంశీ, సబ్ స్టాప్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంపల్లి మొసర్ల కుంటకు గండి

**నీట మునిగిన పంట పొలాలు**



**గణపురం ఆగస్టు 28 (జనం సాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నగరంపల్లి శివారు మొసర్ల కుంటకు గండి పడింది. దీంతో కుంట ఆయకట్టు పంట పొలాలు పూర్తిగా నీట మునిగి ఇసుక మేటలు వేశాయి. ఓసి 3 నుండి వచ్చే వరద నీరును కుంట వైపు మరలించడంతో ఒకసారిగా భారీగా వరద కుంటలోకి చేరడంతో గండి పడిందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

## వర్షానికి నీట మునిగిన కాలనీలు

**సందర్శించిన తహసీల్దార్ బత్తుల విశ్వంబర్**



**దస్తురాబాద్, ఆగష్టు 28 (జనంసాక్షి):** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రం లోని బుట్టాపూర్ గ్రామంలో కొన్ని కాలనీ లు జలమయం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సంఘటన స్థలానికి వెళ్లి కాలనీ వాసులతో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ వర్షానికి వాగు పొంగి కాలనీలకు నీరు రావడంతో కాలనీ మొత్తం నీటితో నిండి పోయిందని, దీని వల్ల ఇళ్లలోకి నీరు వచ్చి ఇంటి లోపలి సామాను మొత్తం తడిసి ముద్దయిందని ఆయన అన్నారు. కాలనీ వారితో మాట్లాడి జేసీబీ సహాయంతో వాగుకి గండి కొట్టి నీటిని వేరే పక్కకు పంపండంతో కాలానికి నీటి ప్రవాహం తగ్గిందని ఆయన అన్నారు. నీటి ప్రవాహం తగ్గే వరకు అక్కడే కాలనీ వాళ్లతో ఉన్నామని ఆయన అన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో ఓటర్ల జాబితా ప్రారంభం



**భీమదేవరపల్లి, ఆగస్టు 28(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఓటర్ల జాబితా కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభమైందని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో వీరేశం తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యాలయంల్లో ఏర్పాటు చేసిన బోర్డులపై జాబితాలు ఉంచినట్లు ఆయన వివరించారు. ప్రతి ఓటరు తన పేరు, చిరునామా,ఇతర వివరాలు ఖచ్చితంగా సరిగా ఉన్నాయో లేదో పరిశీలించడం అత్యంత ముఖ్యం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవిత్రమైనది. అందుకే అందరూ తప్పక జాబితాను చూసి లోపాలు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలి అని ఎంపీడీవో సూచించారు. ఆగస్టు 28 నుండి 30 వరకు ఈ ఓటర్ల జాబితా కొనసాగుతుందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది ప్రజలకు సహాయపడుతూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చెన్నారావుపేట తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ**



**చెన్నారావుపేట, ఆగస్టు 28(జనం సాక్షి):** రానున్న మూడు గంటల్లో భారీ వర్షాలు కాస్త అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉనందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావుపేట తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ అన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ లు, విద్యుత్ బోర్డులు ముట్టుకోకూడదని తెలిపారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## నలుగురు మైనర్ బాలికలపై కేసు

**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 28(జనం సాక్షి):** మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనంలో వివిధ కేసుల్లో కౌన్సిలింగ్ కొరకు వచ్చిన నలుగురు మైనర్ బాలికలు బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో నైట్ డ్యూటీలో ఉన్న అటెండర్ జయమ్మను తిట్టి, చేతులతో కొట్టి రూమ్ తాళం, మెయిన్ గేట్ తాళాలు మరియు తన యొక్క సెల్ ఫోన్ గుంజుకొని బాలసదనం నుండి పారిపోయారని బాలసదనం సూపరింటెండెంట్ గూడూరు ధనలక్ష్మి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.